విశాఖపట్టణం
గురువారం 26 మార్చి 2026

For a pure tomorrow..

# జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 61 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## ఇంధన నిల్వల కొరత లేదు

రిఫైనరీల్లో పూర్తి సామర్థ్యం ఉంది

26కోట్ల టన్నుల చమురు నిల్వ

పెట్రో, డీజిల్ నో స్టాక్ బోర్డులు నమ్మొద్దు

పెట్రోలియం శాఖ కీలక ప్రకటన




3




## 28న ప్రత్యేక అసెంబ్లీ

అమరావతి ఏకైక రాజధానిగా తీర్మానం

తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్న సభ

ఆ తర్వాత పార్లమెంట్ లో రాజధానికి చట్టబద్ధత

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేస్తోంది. ఈ నెల 28వ తేదీన ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరిచి, రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ ఒక చారిత్రక తీర్మానాన్ని ప్రవేశపెట్టనుంది. గత కొన్నేళ్లుగా రాజధాని విషయంలో కొనసాగుతున్న సందిగ్ధతకు, న్యాయపరమైన చిక్కులకు ఈ తీర్మానంతో శాశ్వత పరిష్కారం లభించనుంది. రాష్ట్ర భవిష్యత్తును, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని వెనువెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్మానం ఆధారంగా పార్లమెంట్‌లో ఒక చట్టబద్ధమైన సవరణను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీనివల్ల అమరావతికి కేవలం రాష్ట్ర స్థాయిలో మాత్రమే కాకుండా, దేశ అత్యున్నత చట్టసభ ద్వారా ..మిగతా 2లో

# ఎవరికి ప్లస్.. ఎవరికి మైనస్

పునర్విభజనతో రాజకీయ కలకలం

263కు పెరగనున్న 175 అసెంబ్లీ స్థానాలు

38కి పెరగనున్న 25 లోక్‌సభ స్థానాలు

కూటమికి అనుకూలమా..?

వైసీపీకి సవాల్ గా మారుతుందా..?


పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చ



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నియోజకవర్గాల పునర్విభజనకు.. ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయ్. లోక్‌సభ స్థానాలతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ సీట్లను 50శాతం మేర పెంచాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ డెసిషన్ ఏపీ రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు కారణం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు భారీగా పెరగడం ఖాయం. మరి ఇది ఎవరికి లాభం.. అధికార కూటమికి ప్లస్ అవుతుందా.. అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెంచే అవకాశాలను కేంద్రం పరిశీలిస్తుందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా దేశవ్యాప్తంగా అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలను 50శాతం పెంచాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయ్. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 816కు.. అన్ని రాష్ట్రాల్లో కలిపి అసెంబ్లీ స్థానాలు 6వేల 185కు పెరిగే అవకాశాలు ఉన్నాయ్. కేంద్రం నిర్ణయంతో ఏపీ రాజకీయాల్లో ఆసక్తి కనిపిస్తోంది. నియోజకవర్గాల పునర్విభన తర్వాత.. ఏపీలో ప్రస్తుతం ఉన్న 175 ఎమ్మెల్యే స్థానాలు 263కి పెరుగుతాయని అంచనా. 25 లోక్‌సభ స్థానాలు.. 38కి పెరిగే చాన్స్ ఉంటుంది. ఇదే ..మిగతా 2లో

# పర్యాటకానికి యాక్షన్ ప్లాన్



విశాఖ, తిరుపతిలో అమ్యూజ్మెంట్ పార్కులు

2029 నాటికి 50వేల హోటల్ గదులు

10 వేల హోం స్టే లు కూడా సిద్ధం కావాలి

కార్వాన్ టూరిజంను ప్రోత్సహించాలి

సీఎం చంద్రబాబు ఆదేశాలు

టూరిజం పెట్టుబడులపై సమీక్ష

(అమరావతి - జయజయహే)

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో అమోదం తెలిపిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. 2029 నాటికి 50 వేల హోటల్ గదుల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. పర్యాటకులకు 10 వేల హోం స్టేలను కూడా అందుబాటులోకి తెచ్చేలా చూడాలని స్పష్టం చేసారు. విశాఖ, తిరుపతిలో అమ్యూజ్‌మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. పర్యాటక శాఖపై సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కారావాన్ల ..మిగతా 2లో

## పాదయాత్ర మొదలైతే రోజుకో సినిమా

ఏడాదిన్నర తర్వాత పాదయాత్రకు దిగుతా

చంద్రబాబుకు భయపడే రోజులు పోయాయి

నక్కపల్లి స్టీల్ ప్లాంట్ పై బాబుది బిల్డప్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

అద్దంకి నేతలతో కీలక సమావేశం

తాడేపల్లి - జయజయహే)



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. అద్దంకి నియోజకవర్గం నేతలతో బుధవారం సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే పాదయాత్ర అంశాన్ని వైఎస్ జగన్ మరోసారి ప్రస్తావించారు. ఏడాదిన్నర ..మిగతా 3లో

## గిరిప్రదక్షిణ మార్గం సుగమం

రామతీర్థం భక్తుల కల సాకారం

నవమికి ముందే సిద్ధం

ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

(అమరావతి - జయజయహే)

శ్రీరామనవమి పర్వదినానికి రెండు రోజుల ముందే రామతీర్థం భక్తులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. నవమికి ముందే రాములోరికి గిరి ప్రదక్షిణ సుమమాల అందించింది. సీతారాముని పేట కూడలి నుంచి నీలాచలం కొండ వరకు సుమారు 3.70 కిలోమీటర్ల మేర నిర్మించిన గిరి ప్రదక్షిణ మార్గాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. గతంలో రాళ్లు, రప్పలు, ముళ్ల కంపలతో నిండి భక్తులకు నరకప్రాయంగా ఉన్న ఈ మార్గాన్ని రూ. 3.40 కోట్ల ఉపాధి హామీ ..మిగతా 2లో



## ఏయూ.. ఓ జ్ఞానపీఠం

వందేళ్ల వైభవానికి నిదర్శనం... నిరుపమాన ప్రగతి విశ్వకీర్తి

స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

91, 92వ స్నాతకోత్సవ అవార్డుల ప్రదానం




(విశాఖపట్నం - జయజయహే)

వందేళ్ల వైభవానికి, నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు. శతాబ్ద ..మిగతా 2లో

## నేను ఏ తప్పు చేయలేదు

దురదృష్టశావత్తు ఆ రోజు అక్కడున్నా

పార్టీకి పంపిన లేఖలో పేర్కొన్న ఎంపీ పుట్టా



2

## హీట్ వేవ్..!

రానున్నది మండు వేసవి

40 నుండి 42 దాటి ఉష్ణోగ్రతలు నమోదు

రాష్ట్ర ప్రభుత్వం కీలక సూచనలు




3

# ఆ ఏడీ... మహా కిలేడి...!

### కరోనా నకిలీ సర్టిఫికెట్లలోనూ చేతి వాటం
### జెన్యూనిటీ సర్టిఫికెట్లు ఇచ్చేయడంలోనూ ధిట్టే
### ఇబ్బడి ముబ్బడి నియామకాలతో ఆగిన సెక్యూరిటీ జీతాలు

**( జయ జయహే బ్యూరో - విశాఖపట్నం )**





విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉన్నప్పుడే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా కొల్లగొట్టాలో ఆ కిలేడీ బాగా వంటబట్టించుకున్నారు. అదే పంథాను కేజీహెచ్‌లోనూ ఏడీగా కొనసాగిస్తున్నారు. దొంగ సర్టిఫికెట్లతో దరఖాస్తులు చేయించి తను అడిగినంతా ఇచ్చిన వారందరికీ పప్పు బెల్లాల్లా ఉద్యోగాలను పంచి పెట్టేశారు. ఆ ఉద్యోగాల లెక్క తీస్తే అమ్మగారి బండారం బట్టబయలవుతాదని వైద్య ఉద్యోగులంతా చెప్పుకుంటున్నారు. గత ఏడాది వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకుల కార్యాలయం నుంచి కాంట్రాక్టు నర్సింగ్ పోస్టుల నోటిఫికేషన్ వచ్చింది. దీంతో ఆమె అప్పటికే రూ. లక్షల్లో వసూలు చేసిన వారందరికీ నకిలీ కరోనా సర్టిఫికెట్లు అందజేసి ఉద్యోగాలకు దరఖాస్తు చేయించింది. దీంతో వారంతా మెరిట్‌లోకి వచ్చేశారు. రాత్రింబవళ్లూ కష్టపడి చదివి పాసైన వారిని కాదని మేడం జారీ చేసిన దొంగ కరోనా సర్టిఫికెట్లకు 10 మార్కులు అదనంగా కలిసిరావడంతో ఒక్క సారిగా మెరిట్ జాబితా నిండా కిలాడీ అభ్యర్థులే ముందు వరుసలో ఉన్నారు. దీంతో వారందరినీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం కార్యాలయానికి పిలిస్తే నకిలీ నర్సులంతా రావడం మానేశారు. ఈ లోగా కరోనా నకిలీ సర్టిఫికెట్ల వాస్తవికతపై ఆరా తీస్తున్నారన్న సమాచారం అందడంతో వారందరినీ సదరు కిలేడీ అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు. పైగా తనకు తెలిసిన ఉద్యోగుల ద్వారా రాయబారాలు నడిపి ఎవరెవరి జెన్యూనిటీ సర్టిఫికెట్లు కావాలో అవన్నీ పోస్టు చేయకండి...నాకు ఇచ్చేస్తే ఆ జెన్యూనిటీ నివేదికలను సమర్పిస్తానని నమ్మబలికి తిన్నంటికే వాసాలు లెక్కపెట్టేలా చేసిన ఘణాపాఠిగా చెప్పుకుంటున్నారు. కాకినాడ నుంచి కుప్పలు తెప్పలుగా జెన్యూనిటీ వచ్చిన సర్టిఫికెట్లన్నీ సదరు కిలేడీ సమర్పించినవేనన్నది ఆ కార్యాలయ ఉద్యోగులందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే పంథాను కేజీహెచ్‌లో అమలు చేస్తూ చేతికందినంతా దోచుకుంటున్నారన్నది జగమెరిగిన సత్యం. ఆమె సర్వీసును ఓ సారి పరిశీలిస్తే లెక్కలేనన్ని తప్పుల తడకలే దర్శనమిస్తుంటాయన్నది ఆయా కార్యాలయాల ఉద్యోగులే చెప్పుకుంటున్న మాట. కేజీహెచ్‌లో సెక్యూరిటీ...క్లాస్ ఫోర్ ఉద్యోగులకు చాలా మందికి జీతాలు రావడం లేదు. వాళ్లందరినీ అక్రమ మార్గంలో నియమించి వాళ్ల నుంచి పెద్ద ఎత్తున దండుకోవడంలో ఆమె పాత్ర కీలకమన్నది బాధితులందరికీ తెలిసిందే. అందుకే బాధితులు కూడా జీతాల కోసం గట్టిగా ఉన్నతాధికారులను నిలదీయడం లేదన్నది కొందరి వాదనగా ఉంది. కేజీహెచ్‌లో అయితే సమయానుకూలంగా విధులు నిర్వర్తించవచ్చనే ఉద్దేశ్యంతో సదరు కిలేడీ కోరిన మొత్తాన్ని చేతులో పెట్టినా గత కొన్నేళ్లుగా జీతాలు ఇవ్వడం లేదని వాపోతున్నారు. అయితే ఎప్పటికైనా జీతాలు రాకపోతాయా అనే ఉద్దేశ్యంతో సదరు ఉద్యోగులు నిరీక్షిస్తున్నా వారంతా మాత్రం ఆ మేడం పుణ్యమాని పస్తులుంటున్నారు.



## పర్యాటకానికి యాక్షన్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి...

రిజిస్ట్రేషన్లు, కారావాన్ పార్కుల ఏర్పాటు అంశంపైనా సీఎం సూచనలు చేసారు. అటవీ, దేవాదాయశాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని తెలిపారు. ప్రశాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధి ప్రాజెక్టులు 2026 మే నాటికి సిద్ధం చేయాలని తెలిపారు. ఈ 2 పథకాల కింద మరో రూ. 663 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరఘాట్‌తో పాటు హేవ్ లాక్ బ్రిడ్జిపై పర్యాటకులను అనుమతించే పనులు ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

## నేను ఏ తప్పు చేయలేదు

### దురదృష్టశావత్తు ఆ రోజు అక్కడున్నా
### పార్టీకి పంపిన లేఖలో పేర్కొన్న ఎంపీ పుట్టా
### టీడీపీ అధిష్టానానికి అందిన వివరణ
### పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం

**(అమరావతి - జయజయహే)**

సంచలనం రేపిన మొయినాబాద్ డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ టీడీపీ అధిష్టానానికి తన వివరణ సమర్పించారు. తనకు అందిన షోకాజ్ నోటీసుపై స్పందించిన పార్టీ ఎంపీ పుట్టా మహేష్ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి పూర్తి వివరాలతో వివరణ సమర్పించారు. ఎంపీ అందజేసిన సీల్డ్ కవర్ నివేదికను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ముందు ఉంచారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, కేవలం దురదృష్టవశాత్తూ తప్పుడు సమయంలో, తప్పుడు ప్రదేశంలో ఉండటం వల్లే వివాదాల్లో చిక్కుకున్నానని ఆయన తన వివరణలో పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యంగా, తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు మహేష్ యాదవ్ కీలక ఆధారాలను పార్టీకి అందజేశారు. ఘటన జరిగిన తర్వాత మార్చి 16వ తేదీన తాను స్వచ్ఛందంగా విజయ, విపార్థ్, యోధ డయాగ్నోస్టిక్స్ వంటి ప్రముఖ ల్యాబ్‌లలో డ్రగ్ టెస్టులు చేయించుకున్నానని, ఆ రిపోర్టులలో నెగెటివ్ వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. పార్టీ జరిగిన రోజు మొయినాబాద్ పోలీసులు తన వద్ద ఎలాంటి బ్లడ్ శాంపిల్స్ తీసుకోలేదని, పార్టీ ఆదేశాల మేరకే ఇప్పటివరకు తాను ఈ అంశంపై మౌనంగా ఉన్నానని ఆయన వివరించారు. పుట్టా మహేష్ యాదవ్ సమర్పించిన ఈ వివరణపై లోతైన విచారణ జరపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఎంపీ పుట్టా మహేష్ ఇచ్చిన రిపోర్టులు, వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి (నిజనిర్ధారణ చేసి), పూర్తి వివరాలతో కూడిన నివేదికను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు సమర్పించాలని పల్లా శ్రీనివాసరావుకు లోకేశ్ సూచించారు. త్వరలోనే ఈ వ్యవహారంపై పార్టీ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొన్ని రోజుల కిందట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై పోలీసులు జరిపిన దాడిలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ సహా పలువురు పట్టుబడ్డారు. పుట్టా మహేష్, రోహిత్ రెడ్డి లతో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు వికారాబాద్ పోలీసులు తెలిపారు. ఈగల్ టీం ఎస్పీ సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. ఓ మహిళ సహా మొత్తం 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా.. ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ సహా 8 మందికి పోలీసులు స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు. రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, పోలీసులపై కాల్పులు జరిపిన నమిత్ శర్మలను అరెస్ట్ చేయగా 2 వారాల రిమాండ్ విధించడంతో చంచల్ గూడ జైలుకు తరలించి విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణకు ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేసింది.

## ఎవరికి ప్లస్.. ఎవరికి మైనస్

మొదటి పేజీ తరువాయి...

ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాలు పెరిగితే లాభం ఎవరికి.. అధికార కూటమికి ప్లస్ అవుతుందా.. వైసీపీకి కలిసి వస్తుందా అనే చర్చ జరుగుతోంది.

**కూటమికే ప్లస్..! ఎలా అంటే..**

కేంద్రం నిర్ణయంతో ఏపీలో అసెంబ్లీ సీట్లు భారీగా పెరిగితే.. అది అధికార కూటమికి ప్లస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయ్. అధికారంలో ఉన్న కూటమి పునర్విభజనను తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 175 సీట్లలో 164 సాధించిన కూటమి.. 263 సీట్లలో 135 మ్యాజిక్ ఫిగర్‌ను ఈజీగా చేరుకుంటుందని అంచనా. ఇదంతా ఎలా ఉన్నా.. సీట్ల సర్దుబాటు ఈజీ అవుతుంది. ప్రస్తుతం కూటమిలో టీడీపీతో పాటు.. జనసేన, బీజేపీ భాగస్వాములుగా ఉన్నాయ్. 2024 ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సవాల్‌గా మారింది. దీంతో చాలాచోట్ల అసంతృప్తులు కనిపించాయ్. ఐతే ఇప్పుడు సీట్లు పెరిగితే.. ఆ సమస్యకు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది. కూటమి పార్టీల మధ్య మరింత ఐక్యత పెరిగే అవకాశం ఉంటుంది. ఇక అటు పెరిగిన నియోజకవర్గాలతో పొత్తులో భాగంగా జనసేనతో పాటు బీజేపీకి కూడా ప్రాతినిధ్యం పెరగడం ఖాయం. ఓవరాల్‌గా నియోజకవర్గాల పెంపు అనేది.. కూటమికి ప్రయోజనం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

**వైసీపీకి సవాల్!**

కేంద్రం నిర్ణయంతో రాష్ట్రంలో ఓవరాల్‌గా 88 అసెంబ్లీ సీట్లు.. 13 వరకు పార్లమెంటు స్థానాలు పెరుగుతాయ్. ఇది కూటమికి ప్లస్ కాగా.. వైసీపీకి సవాల్‌గా మారే అవకాశాలు ఉంటాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఎన్నికలకు ముందు.. ఎన్నికల తర్వాత చాలామంది నేతలు ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఐతే ఇప్పుడు నియోజకవర్గాలు పెరిగితే.. పెరిగిన సీట్లలో అభ్యర్థులను నిలబెట్టడం.. గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం వైసీపీకి సవాల్‌గా మారే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. మహిళా రిజర్వేషన్లు, సమర్థుల కొరత ఆ పార్టీకి ఇబ్బందికరంగా మారే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. తమ పార్టీకి గుడ్‌బై చెప్పి కూటమి పార్టీల్లోకి వెళ్లిపోయిన నేతలు.. ఏదోరోజు తిరిగి రావడం ఖాయం అనే ఆలోచన వైసీపీలో కనిపించేది. ఐతే ఇప్పుడు నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుండడంతో.. కూటమిలో చేరిన నేతలు అంతా అక్కడే ఫిక్స్ అయ్యే చాన్స్ ఉంది. 2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. కేంద్రంలో యూపీఏ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు.. ఏపీలో కాంగ్రెస్ రెండోసారి విజయం సాధించేందుకు అప్పట్లో నియోజకవర్గాల పునర్విభజన బాగా ప్లస్ అయింది. అప్పట్లో ఏపీలో టీడీపీ ప్రతిపక్షంలో ఉండేది. సైకిల్ పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలను.. పునర్విభజనలో భాగంగా విభజించారు. ఇప్పుడు కూడా కూటమి అదే పని చేయడం ఖాయం అనే అంచనాలు వినిపిస్తున్నాయ్. వైసీపీకి బలమైన నియోజకవర్గాలను ఎంపిక చేసుకుని విభజించే అవకాశాలు లేకపోలేదు. ఇలా.. ఎలా చూసినా.. నియోజకవర్గాల పునర్విభజన కూటమికి ప్లస్ కావడం ఖాయంగా కనిపిస్తోంది.



## బీజేపీ నేతలకు దీన్ దయాళ్ మహా అభియాన్ శిక్షణ

**నిడదవోలు, మార్చి 25, జయ జయహే :**

నిడదవోలు పట్టణంలోని రంగా వెంకటేశ్వరరావు మినీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన" కార్యక్రమం నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు మోర్త ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతిరి రెడ్డి ఆదిత్య, కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ సింహాద్రి సత్యనారాయణ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ఇంచార్జ్‌గా దేవుని పాపారావు వ్యవహరిస్తుండగా, బూత్ అధ్యక్షులు, బీజేపీ పట్టణ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణపై శిక్షణ అందించనున్నట్లు పట్టణ బీజేపీ అధ్యక్షులు మోర్త ప్రమోద్ కుమార్ తెలిపారు.



## నా టార్గెట్ జగన్ కాదు

### వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం లేదు
### అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
### పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు

**(కడప - జయజయహే)**

వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి వెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు. విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు.

## 28న ప్రత్యేక అసెంబ్లీ

మొదటి పేజీ తరువాయి...

కూడా రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభిస్తుంది. అమరావతికి చట్టబద్ధత లభించడం తో ఇకపై అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ. 15,000 కోట్ల భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించగా, దానికి తోడుగా వివిధ అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల సమీకరణకు ఈ తీర్మానం దోహదపడనుంది. రాజధాని నిర్మాణానికి సంబంధించి ఎదురయ్యే సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోవడంతో, ఐకానిక్ భవనాలు, రోడ్ల నెట్‌వర్క్ వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన ముందుకు సాగేందుకు మార్గం సుగమమవుతుంది. రాజధానిపై స్పష్టత రావడంతో పారిశ్రామికవేత్తలు , ఐటీ కంపెనీల్లో నమ్మకం పెరిగింది. అమరావతిలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వం భరోసా ఇస్తుండటంతో, భారీ ఎత్తున పెట్టుబడులు తరలివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ తీర్మానం ద్వారా కేవలం భౌతిక నిర్మాణాలు మాత్రమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేలా ఒక సమగ్రమైన ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఐదేళ్ల పాటు రాజధాని కోసం అలుపెరగని పోరాటం చేసిన అమరావతి రైతుల త్యాగాలకు ఈ తీర్మానం ఒక గౌరవంగా నిలుస్తోంది. రాజధాని ప్రాంతంలో ఇచ్చిన భూములకు భద్రత కల్పిస్తూనే, వారి జీవన ప్రమాణాలు పెంచేలా అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తానికి 28వ తేదీన జరగనున్న ఈ అసెంబ్లీ సమావేశం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.



## గిరిప్రదక్షిణ మార్గం సుగమం

మొదటి పేజీ తరువాయి...

నిధులతో సుందరమైన బీటీ రోడ్డుగా తీర్చిదిద్దారు. స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి విన్నపం మేరకు యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామతీర్థంలో రాములవారి విగ్రహం శిరచ్ఛేదానికి గురైన ఘటన తనతో పాటు కోట్లాది మంది హిందువులను తీవ్ర వేదనకు గురిచేసిందని పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. ఆనాడు భక్తులు అనుభవించిన బాధను నేడు అభివృద్ధి ద్వారా తుడిచివేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల పవిత్రతను కాపాడటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్వామివారికి గిరి ప్రదక్షిణ మార్గం రూపంలో సేవ చేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గడచిన 20 నెలల కాలంలో రూ. 40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన ఆలయాలకు రహదారి వసతులు కల్పించినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇప్పటికే శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని, కోటప్పకొండ గిరి ప్రదక్షిణ మార్గానికి కూడా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ లతో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు లోకం మాధవి, అదితి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రామతీర్థం కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తే ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకమని, ఇప్పుడు రోడ్డు సౌకర్యం ఏర్పడటంతో వైకుంఠ ఏకాదశి, శివరాత్రి వంటి పర్వదినాల్లో వేలాది మంది భక్తులకు ప్రయాణం సుఖమయం కానుందని అధికారులు వెల్లడించారు.

# ఇంధన నిల్వల కొరత లేదు

**రిఫైనరీల్లో పూర్తి సామర్థ్యం ఉంది**

**26కోట్ల టన్నుల చమురు నిల్వ**

**పెట్రో, డీజిల్ నో స్టాక్ బోర్డులు నమ్మొద్దు**

**పెట్రోలియం శాఖ కీలక ప్రకటన**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)



దేశంలో పెట్రోల్ బంక్‌ల వద్ద క్యూలైన్లు, నో స్టాక్ బోర్డులు ప్రదర్శిస్తున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇంధన నిల్వలు, గ్యాస్ సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. దేశంలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని తెలిపింది. 26 కోట్ల టన్నుల చమురు అందుబాటులో ఉందని, పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. అటు ఎల్పీజీ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, వాణిజ్య గ్యాస్ కేటాయింపు 50 శాతం పెంచినట్లు వెల్లడించింది. గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్స్ 92 శాతానికిపైగా జరుగుతున్నాయని, దుష్ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని పెట్రోలియం శాఖ సూచించింది. దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడనుందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ప్రజలు ఉలిక్కిపడుతున్నారు. పెట్రోల్ బంక్‌ల వద్దకు క్యూ కడుతున్నారు. ముందుగానే ఫుల్ ట్యాంక్ చేయించుకుంటున్నారు. అలగే డబ్బాలు, బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారులు క్యూ కడుతుండటంతో స్టాక్ అయిపోతుంది. దీంతో నో స్టాక్ బోర్డులతో పెట్రోల్ బంక్‌లు మూతపడ్డ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో త్వరలో పెట్రోల్ కొరత ఏర్పడనుందనే ప్యానిక్ ప్రజల్లో నెలకొంది. సరిపడ నిల్వలు ఉన్నాయని, అలాంటి కొరత ఏం లేదని కేంద్రం క్లారిటీ ఇస్తున్నా.. ప్రజల్లో మాత్రం ఆందోళన నెలకొంది. గ్యాస్ తరహాలోనే త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే పవర్ పెట్రోల్ ధర లీటర్‌పై రూ.2 పెరగ్గా.. ఇటీవల వాణిజ్య డీజిల్ ధరలను కూడా పెంచారు. త్వరలో సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయనే వార్తలు వస్తున్నాయి. దీంతో పాటు కొరత ఏర్పడుందనే వార్తలతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ముందుగానే పెట్రోల్ బంక్‌ల వద్దకు వెళ్లి ఫుల్ ట్యాంక్ చేయించుకుంటున్నారు.

# మిట్టల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో యువతకు భరోసా

**పారిశ్రామిక రంగానికి అండగా కూటమి ప్రభుత్వం**

**మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాక శుభ పరిణామం**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

అమరావతి మార్చి 25 (జయ జయహే )



ఏపీకి తలమానికంగా ఆర్సెల్లార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్త భాగస్వామ్యంతో అనకాపల్లి నియోజకవర్గం, నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడం యువతకు ఉపాధి భరోసా లభించినట్లు అయిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటుతో లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్ష విధానంలో యువతకు ఉపాధి కలుగుతుందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు.మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు అనుబంధంగా రూ. 11, 198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు అవుతుండడం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న సరళీకృతమైన విధానాలే కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు మేలు కలుగుతుందన్నారు.పారిశ్రామిక పెట్టుబడులకు నవ్యాంధ్ర అన్ని విధాలుగా అనుకూలంగా మారిందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు, పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందన్నారు. విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దేందుకు విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు ఎంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు.గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు,మరెన్నో ప్రతిష్టాత్మక కంపెనీల రాకకు మార్గం సుగమం కావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని అన్నారు. ముందుచూపుతో కూడిన ప్రణాళిక చంద్రబాబు సొంతమని అన్నారు.ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ను ప్రథమ స్థానంలో నిలవడం ఖాయమన్నారు.రాష్ట్రాన్ని ప్రగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు, మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక వేత్తలకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతుల జారీ, పరిశ్రమలకు ఏర్పాటుకు అవసరమయ్యే భూ సేకరణకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చూసి పారిశ్రామిక దిగ్గజ సంస్థలు తరలి వస్తున్నాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. దేశానికే గర్వకారణంగా నిలిచే మిట్టల్ పరిశ్రమ తో 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమైందని, ప్రజలందరూ కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ఏయూ.. ఓ జ్ఞానపీఠం







మొదటి పేజీ తరువాయి...

కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. "ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు. గత వందేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాక్ ఏ౦౦ హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.



**పూర్ణచంద్రరావు సగ్గుర్తి, తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డులు**

ఏయూ స్నాతకోత్సవంలో భాగంగా పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్సు నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మొత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు. ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఏయూ పూర్వ వీసీలు, ఇతర యూనివర్శిటీలకు చెందిన ప్రస్తుత వీసీలు, ఏయూ రెక్టార్, రిజిస్ట్రార్, ఆచార్యులు, , ఇతర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాదయాత్ర మొదలైతే

# రోజుకో సినిమా

మొదటి పేజీ తరువాయి...

తర్వాత పాదయాత్ర ప్రారంభిస్తానని జగన్ స్పష్టం చేశారు. కూటమి పాలనలో ఇప్పటికే రెండేళ్లు పూర్తి అయ్యాయన్న జగన్.. చంద్రబాబుకు మిగిలింది మరో మూడేళ్లు మాత్రమేనని అన్నారు. ఏడాదిన్నర తర్వాత తాను పాదయాత్ర చేపడతానని..పార్టీ మొత్తం రంగంలోకి దిగుతుందన్నారు. అప్పటి నుంచి చంద్రబాబుకు రోజుకో సినిమా చూపిస్తానంటూ వైఎస్ జగన్ వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబు అన్యాయాలకు సమయం దగ్గర పడిందని.. చంద్రబాబుకు భయపడే రోజులు పోయాయని కార్యకర్తలను ఉద్దేశించి వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు క్రెడిట్ దోపిడీ చేస్తున్నారన్న జగన్.. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ తామే తెచ్చినట్లు బిల్డప్ ఇస్తున్నారని సెటైర్లు వేశారు. 2022 దావోస్ పర్యటనలో తాను ఆదిత్య మిట్టల్‌ను కలిశానని, అప్పుడే ఏపీలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై అవగాహన కుదిరిందన్నారు. భూకేటాయింపులకు కూడా అంగీకరించామని.. కర్నూలు జిల్లాలోని గ్రీన్‌కో ప్రాజెక్టులోనూ రూ.4800 కోట్ల పెట్టుబడికి అవగాహన కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఆర్సెనాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ గురించి ఇంతలా ప్రచారం చేసుకుంటున్న చంద్రబాబు.. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్ట్‌పై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. రూ.2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు నేరుగా బదిలీ చేశామని జగన్ వెల్లడించారు. అదే కూటమి రెండేళ్ల పాలనలో చేసిన అప్పులు రూ.3.37 లక్షల కోట్లు దాటాయని.. ఇచ్చిన పథకాలు మాత్రం ఏమీ లేవని విమర్శించారు. జగన్ ఉంటే బాగుండేదనే చర్చ ప్రతి ఇంట్లోనూ జరుగుతోందని అన్నారు. అమరావతిలో చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేల చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తోందని జగన్ విమర్శించారు. చదరపు అడుగు నిర్మాణానికి రూ.4 వేల చొప్పున బెంగళూరు, హైదరాబాద్ వంటి చోట్ల ఫైవ్‌స్టార్ లెవెల్‌లో నిర్మాణాలు చేపట్టవచ్చని వివరించారు. జగన్ 2.0 ప్రభుత్వంలో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యం ఉంటుందని జగన్ మరోసారి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పెంపు శుభపరిణామమని.. దీని వలన ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సీట్లు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. అసెంబ్లీ సీట్లు 175 నుంచి 263కి, పార్లమెంటు నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరుగుతాయని.. దీని వల్ల కార్యకర్తల నుంచి లీడర్లు ఎదుగుతారని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు.

# హీటే వేవ్..!

**రానున్నది మండు వేసవి**

**40 నుండి 42 దాటి ఉష్ణోగ్రతలు నమోదు**

**రాష్ట్ర ప్రభుత్వం కీలక సూచనలు**

(అమరావతి - జయజయహే)

రానున్న మూడు నెలల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలపై అధికారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల వరకూ ఉష్టోగ్రతలు నమోదు అవుతున్నాయని.. రానున్న రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశం ఉన్నందని తెలిపారు. ఎండ తీవ్రత, వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధి కూలీలు ఉదయం 11 లోపు పనిముగించాలని, పనిచేసే చోట్ల తాగునీరు, మజ్జిగ, టెంట్లు,ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన తాగునీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్సుకో అధికారులను జయలక్ష్మి ఆదేశించారు. ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జలవనరుల శాఖ సమన్వయంతో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, విద్య, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,రక్షిత మంచినీటి సరఫరా, కార్మిక, వ్యవసాయ, విద్యుత్, స్వర్ణ గ్రామ-వార్డు సచివాలయాల, నీటిపారుదల, ఫిషరీస్ తదితర విభాగాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకుని ప్రజలను పూర్తి అప్రమత్తం చేయాలని ఆదేశించారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-26 ప్రకారం తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విపత్తుల సంస్థ, ఆర్టిజిఎస్, వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడలు అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ఎండతీవ్రత జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిద ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఏఏ ప్రాంతాల్లో అధిక ఉష్టోగ్రతలు నమోదు అయ్యేది ముందుగానే ప్రజలకు సంక్షిప్త సందేశాలు జారీ చేయడం ద్వారా అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను ఆదేశించారు.

ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. ఎండా కాలంలో సాధారణంగా నమోదయ్యే ఉష్ణోగ్రతల కంటే 4 నుంచి 5.4 డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా నమోదైతే ఆ పరిస్థితులను హీట్ వేవ్ అంటారని కొన్నిసార్లు అది 6.4 డిగ్రీల సెల్సియస్ కంటే అధికంగా ఉంటే దానిని తీవ్రమైన హీట్ వేవ్ అంటారని పేర్కొన్నారు. ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతింటుందని,దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారని డాక్టర్లు తెలియ జేస్తున్నారని అన్నారు. వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు నీటిని అధికంగా తీసుకోవడంతో పాటు తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు.ఎండ వేడిమి అధికంగా ఉన్నప్పుడు ముఖ్యంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు తెలియజేశారు. ఇక రాష్ట్ర విత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 12వ తేదీన అత్యధికంగా 42.6 సెంటీగ్రేడ్, 13న 42.4 సెంటీగ్రేడ్ ఉష్టోగ్రతలు నమోదు అయ్యాయని తెలిపారు. భారత వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఈఏడాది మార్చి నుండి మే వరకూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం అధికంగా ఉందని తెలుస్తోందని వివరించారు. అధిక ఉష్టోగ్రతలు, వడగాల్పుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై ఇప్పటికే ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి, ఏయే పనులు చేయకూడదు అనే అంశంపై పై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అంతేగాక ఆర్టీజిఎస్, ఎస్డీఎంఏ నుంచి ఎప్పటికప్పుడు వాట్సప్,సోషల్ మీడియా ద్వారా అలెర్టులు జారీ చేస్తున్నట్టు ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు సంప్రదించాలన్నారు.

For a pure tomorrow..
జయహో

## తెలియని నిజం!

అబద్ధాల విత్తనాలు నాటి
ఆశల నారు పోయకు
అపోహలకు దీపం వెలిగించి
ఆత్మను మోసగించకు

చెప్పుడు మాటలకు తలవంచి
తలంబ్రాలనుకోకు
తప్పుడు దారుల వెంట నడచి
తరువాత బాధపడకు

మంచితనం మన్నెగా నాటి
చెడుతో చేయి కలపకు
నిజాయితీ నడకలో నిలిచి
నిగ్రహాన్ని విడువకు

నమ్మకంతో చేరిన హృదయాల్లో
నయవంచనకు చోటివ్వకు
గౌరవంతో మెలిగే జీవితం
అగౌరవంతో మసకబార్చకు

నచ్చిన మాటల వెనుక దాగి
నవ్వులో విషం కలపకు
పరిహాసపు ముళ్లతో ఎప్పుడూ
పరుల మనసు గాయపరచకు

సత్యమే నీకు దారిదీపం
సందేహాలు చేరనీయకు
నిజం నిలిచే మార్గమిదే
నిత్యం దాన్ని విడువకు



డాక్టర్ విశ్వేశ్వరరావు కొణపల

# భారీగా స్టాక్ మార్కెట్ పతనం..

# ₹14 లక్షల కోట్ల పెట్టుబడులు ఆవిరి

(సి.హెచ్.ప్రతాప్)

**భారతీయ స్టాక్ మార్కెట్లు 2026 మార్చి 23వ తేదీన అత్యంత దారుణమైన పతనాన్ని నమోదు చేశాయి. ఉదయం మార్కెట్ ప్రారంభం కావడమే భారీ నష్టాలతో మొదలై మదుపరుల వెన్నులో వణుకు పుట్టించింది. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఒకే పనిదినంలో 1,837 పాయింట్లు కుప్పకూలి 72,696 స్థాయికి చేరుకుంది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 602 పాయింట్లు క్షీణించి 22,513 వద్ద ముగిసింది. ఈ ఆకస్మిక విక్రయాల ఒత్తిడి కారణంగా మదుపరుల సంపద సుమారు 14 లక్షల కోట్ల రూపాయలు ఆవిరైపోయింది. బిఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ 429 లక్షల కోట్ల రూపాయల నుండి 415 లక్షల కోట్ల రూపాయలకు పడిపోవడం మార్కెట్ తీవ్రతను ప్రతిబింబిస్తోంది.**




ఈ భారీ పతనానికి అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రధాన కారణంగా నిలిచాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొంది. ప్రత్యేకించి చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ చేసిన హెచ్చరిక అంతర్జాతీయ చమురు మార్కెట్లను అతలాకుతలం చేసింది. దీని ప్రత్యక్ష ప్రభావంతో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 113 డాలర్లకు ఎగబాకింది. కేవలం ఈ నెల వ్యవధిలోనే చమురు ధరలు 50 శాతం పైగా పెరగడం గమనార్హం. భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇది గొడ్డలిపెట్టుగా మారింది.

దేశీయంగా చూస్తే భారతీయ రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్ట స్థాయి 94 మార్కును తాకింది. ముడి చమురు ధరల పెరుగుదల వల్ల దిగుమతి వ్యయం గణనీయంగా పెరిగి దేశంలో ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకవచ్చుననే భయాందోళనలు మదుపరులలో పెరిగాయి. విదేశీ సంస్థాగత మదుపరులు వరుసగా 16వ రోజు కూడా తమ పెట్టుబడులను భారీ ఎత్తున వెనక్కి తీసుకున్నారు. గడిచిన కొద్ది రోజుల్లోనే వారు వేల కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించి నగదును ఇతర సురక్షిత మార్గాలకు తరలించారు. అమెరికా బాండ్ల దిగుబడి 4.4 శాతానికి పెరగడం వల్ల పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ల నుండి నిధులను ఉపసంహరించి బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపుతున్నారు.

రంగాల వారీగా పరిశీలిస్తే రియల్ ఎస్టేట్ రంగం అత్యంత దారుణంగా 4.5 శాతం నష్టపోయింది. మెటల్ మరియు ప్రభుత్వ రంగ బ్యాంకుల సూచీలు 3 శాతం పైగా క్షీణించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టాటా స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్ మరియు ఐసిఐసిఐ బ్యాంక్ వంటి అగ్రశ్రేణి సంస్థల షేర్లు 2 నుండి 5 శాతం వరకు భారీ నష్టాలను చవిచూశాయి. బిఎస్ఈ 500 సూచీలోని 491 షేర్లు నష్టాల్లో ముగియగా కేవలం 9 షేర్లు మాత్రమే స్వల్ప లాభాలను సాధించడం మార్కెట్ పరిస్థితిని అద్దం పడుతోంది. మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సూచీలు కూడా 4 శాతం వరకు పతనమయ్యాయి. ఇది చిన్న మరియు మధ్యతరహా మదుపరుల పోర్ట్‌ఫోలియోలపై తీవ్ర ప్రభావం చూపింది.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు విషయంలో కఠిన వైఖరిని అవలంబించవచ్చనే వార్తలు కూడా మార్కెట్లను బెంబేలెత్తించాయి. ఐటి రంగంలోని దిగ్గజ సంస్థలైన టిసిఎస్ మరియు ఇన్ఫోసిస్ షేర్లు అమెరికా ఆర్థిక మందగమనం వల్ల ప్రభావితమయ్యాయి. వాహన తయారీ రంగం కూడా ముడి పదార్థాల ధరల పెరుగుదల భయంతో భారీగా క్షీణించింది. మార్కెట్ సాంకేతిక అంశాలను గమనిస్తే నిఫ్టీ తన కీలకమైన 200 రోజుల సగటు కన్నా దిగువకు పడిపోయింది. ఇది రాబోయే రోజుల్లో మరిన్ని నష్టాలకు సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజు జరిగిన పతనం గతంలో 2008 ఆర్థిక సంక్షోభం లేదా 2020 నాటి కోవిడ్ కాలంలో చూసిన పతనాలను గుర్తుకు తెచ్చింది.

బంగారం మరియు వెండి వంటి సురక్షిత పెట్టుబడి సాధనాలు కూడా ఈ ఒత్తిడి నుండి తప్పించుకోలేకపోయాయి. వెండి ధరలు ఒకే రోజులో కేజీకి 14,000 రూపాయల వరకు పడిపోవడం విశేషం. సాధారణంగా స్టాక్ మార్కెట్లు పడిపోయినప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి కానీ ఈసారి ద్రవ్య లభ్యత కొరత కారణంగా అన్ని విభాగాలలో అమ్మకాలు జరిగాయి. మ్యూచువల్ ఫండ్స్ విలువలు కూడా గణనీయంగా తగ్గిపోవడంతో సామాన్య మదుపరులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్ గమనాన్ని నిశితంగా గమనిస్తున్నాయి. రూపాయి విలువను కాపాడటానికి రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న విదేశీ మారక నిల్వలను ఖర్చు చేయాల్సి రావచ్చు. అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గడం మరియు భౌగోళిక ఉద్రిక్తతలు సద్దుమణిగితే తప్ప మార్కెట్లు తిరిగి సాధారణ స్థితికి రావడం కష్టమని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి మదుపరులు ఆతురతతో నిర్ణయాలు తీసుకోకుండా శాంతంగా వేచి చూడటం శ్రేయస్కరం. మార్కెట్లు తమ 52 వారాల కనిష్ట స్థాయిలకు దగ్గరగా ఉండటం వల్ల కొత్త పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ముడి చమురు ధరలు స్థిరపడితేనే భారత ఆర్థిక వ్యవస్థ మళ్ళీ పుంజుకుంటుంది.

# పట్టణీకరణ, పరిశ్రమలతో తగ్గిపోతున్న అడవులు

(సి.హెచ్.ప్రతాప్)

**ఆర్థికాభివృద్ధి దిశగా దేశం వేగంగా ముందుకు సాగుతున్న ఈ కాలంలో పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ అనివార్య ప్రక్రియలుగా మారాయి. కొత్త నగరాల అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాల స్థాపన, మౌలిక వసతుల నిర్మాణం అభివృద్ధి సూచికలుగా భావించబడుతున్నాయి. అయితే ఈ వేగవంతమైన మార్పుల వెనుక ప్రకృతి, ముఖ్యంగా అడవులు, తీవ్రమైన నష్టాన్ని చవిచూస్తున్నాయి.**



అడవులు కేవలం చెట్ల సమాహారం మాత్రమే కాదు; అవి జీవ వైవిధ్యానికి నిలయాలు, వాతావరణ సమతుల్యతకు కీలకమైన ఆధారాలు. కానీ పట్టణ విస్తరణ కోసం భూమి అవసరం పెరుగుతుండటంతో అడవులను తొలగించడం సాధారణమైపోయింది. రహదారులు, గృహ నిర్మాణాలు, పరిశ్రమల కోసం విస్తృతంగా అటవీ ప్రాంతాలను వినియోగించడం జరుగుతోంది. ఈ ప్రక్రియలో వేలాది ఎకరాల అడవులు కనుమరుగవుతున్నాయి.



పరిశ్రమల పెరుగుదల కూడా అడవుల క్షీణతకు ప్రధాన కారణం. గనుల తవ్వకం, విద్యుత్ ప్రాజెక్టులు, భారీ తయారీ యూనిట్లు పెద్ద మొత్తంలో భూమిని ఆక్రమిస్తాయి. ఈ ప్రాజెక్టుల వల్ల చెట్లు నరికి వేయబడటమే కాకుండా, నేల మరియు నీటి కాలుష్యం పెరుగుతుంది. దీనివల్ల అడవుల సహజ వ్యవస్థలు దెబ్బతింటాయి.

అడవుల తగ్గుదల వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావాలు కనిపిస్తున్నాయి. వర్షపాతం నమూనాలు మారుతున్నాయి, ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి, భూసారం తగ్గుతోంది. ముఖ్యంగా వన్యప్రాణులు నివాసాలను కోల్పోయి మానవ నివాసాలకు చేరువవుతున్నాయి. ఇది మనుషులు-జంతువుల మధ్య ఘర్షణలను పెంచుతోంది. ఇక గిరిజన సముదాయాలు తమ జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది.

ఈ సమస్యను ఎదుర్కోవడానికి సమగ్ర దృక్పథం అవసరం. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉండాలి. అటవీ ప్రాంతాలను కాపాడుతూ, అవసరమైన చోటే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. చెట్ల నరికివేతకు బదులుగా పునర్వనీకరణ కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలి. పరిశ్రమలు పర్యావరణ అనుకూల విధానాలను అనుసరించాలి.

ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమలు చేయడమే కాకుండా, ప్రజల్లో అవగాహన పెంచాలి. ప్రతి పౌరుడు ప్రకృతి సంరక్షణలో భాగస్వామిగా మారాలి. చిన్న చిన్న చర్యలు---చెట్లు నాటడం, వనరులను జాగ్రత్తగా వినియోగించడం---పెద్ద మార్పుకు దారితీస్తాయి.

అభివృద్ధి అవసరం అయినప్పటికీ, అది ప్రకృతిని నాశనం చేసే విధంగా ఉండకూడదు. అడవులు మన భవిష్యత్తుకు భరోసా. వాటిని కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన జీవనానికి అవసరమైన కర్తవ్యంగా భావించాలి.



## పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను

# వెంటనే ప్రారంభించాలి

**వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, నర్రెడ్డి తులసి రెడ్డి**

వేంపల్లి (జయ జయహే)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించాలని 2026-- 27 సంవత్సరంలో అడ్మిషన్స్ ఇవ్వాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు,ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులువల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 25వ తేదీన బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కోటమిప్రభుత్వం పులివెందుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం శోచనీయమన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే గత ప్రభుత్వం దాదాపు 100 కోట్లు చేసే 50 ఎకరాల భూమిని ప్రభుత్వ వైద్య కళాశాలకు కేటాయించటమే గాక భవనాల నిర్మాణం కోసం మౌలిక సదుపాయాల కోసం మరో 412 కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. ఆసుపత్రి భవనాలు 100% పూర్తయినాయని, 625 పడకల బోధన ఆసుపత్రి అన్ని విధాల పూర్తయిందని తెలిపారు. నర్సింగ్ కళాశాల భవనాలు 100% పూర్తయినాయని,మెడికల్ కళాశాల భవనాలు 60 శాతం,క్వార్టర్స్ భవనాలు 60 శాతం పూర్తి అయినాయని వివరించారు.నేషనల్ మెడికల్ కమిషన్ వారు ఢిల్లీ నుండి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి 2024-- 25 విద్యా సంవత్సరంలోనే 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయించడం జరిగిందని కానీ దురదృష్టవశాత్తు చంద్రబాబు ప్రభుత్వం భవనాలు పూర్తి కాలేదని,ఫ్యాకల్టీ లేదని సాకుచూపి కేటాయించిన 50 మెడికల్ సీట్లను వద్దని లేఖ రాసి వెనుకకు పంపిందన్నారు.పర్యవసానంగా పులివెందుల ప్రభుత్వ కళాశాల 2024 --25 లో 50 ఎంబిబిఎస్ సీట్లును 2025--2026లో 150 ఎంబిబిఎస్ సీట్లను కోల్పోయిందని పేర్కొన్నారు. 2026 27 కు సంబంధించి 150 ఎంబిబిఎస్ సీట్ల కోసం, 24 పీజీ సీట్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నమే చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఒకవైపు పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలను 100 ఎంబిబిఎస్ సీట్లతో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలని నిర్ణయించిన కూటమిప్రభుత్వం పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను గూర్చి ఏమాత్రం పట్టించుకోకపోవడం అన్యాయమని వారు ధ్వజమెత్తారు. ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ తో చర్చించి 2026-- 27 విద్యా సంవత్సరంలోనే 100ఎంబిబిఎస్ తో,24 పీజీ సీట్లతో పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వ వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల ను సందర్శించడం జరుగుతుందన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి  విద్యార్థి బాధ్యత






**- అడవిలో విహరిస్తూ జీవవైవిధ్యం గురించి తెలుసుకోవాలి**

**- ఏ జీవి అంతరించినా నష్టం మానవాళికే**

**- శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి - జెవి రత్నం**

**కర్నూలు (జయ జయహే)**

జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి  విద్యార్థి బాధ్యత అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. బుధవారం ఉదయం కర్నూలు జిల్లా కేంద్రంలోని నగర వనంలో నేషనల్ గ్రీన్ కోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం జిల్లా సమన్వయ కర్త ఆకుల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనం పీల్చే గాలిలో రెండు శ్వాసల్లో ఆక్సిజన్ లేకుంటే మృత్యువాత పడుతున్నారు. అందుకే మనం అంతా చెట్లు పెంచాలని, ప్రకృతి వనరులను కాపాడుకోవాలి అన్నారు. అందుకే ప్రకృతి కార్యశాలలు నిర్వహించాలని కోరారు. అడవిలో విహరిస్తూ జీవవైవిధ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. భూమి మీద ఏ జీవి అంతరించినా నష్టం మానవాళికే అని వివరించారు. శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సమన్వయ కర్త ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి కార్యశాలల అవసరం ఎంతైనా ఉంది అన్నారు. విద్యార్థులకు ప్రకృతి వనరుల పరిరక్షణ ఆవశ్యకత అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.  నగరవనం లో ఉన్న పక్షులు, వాటి కిల కిలా రావాలు విద్యార్థులను బాగా ఆకట్టుకున్నాయి న్నారు. అలాగే బియ్యం పిండి తో ముగ్గులు వేయించడం, ఆ ముగ్గు వేసిన పిండిని చీమలు తీసుకుని వెళ్ళడం, విభిన్న జీవుల మాస్క్ లతో విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ రత్నం పక్షులు, ఇతర జీవులకు, నీరు, ఆహారం పెట్టె పాత్రలు , గూళ్ళను తయారు చేయడం మీద అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని విభిన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు కె వీరేష్ బాబు, హైమవతి, శంకర్ , రంగస్వామి, పుల్లమ రాజు,  కె భాస్కర్, మద్దిలేటి నల్లూరు , సుంకన్న, శారద, సిబి వెంకట రమణ రెడ్డి, ఎస్ . నజీమా, ఎన్ భరత్ కుమార్,  జి శ్రీనివాసరెడ్డి, పి శివశంకరయ్య, సరస్వతమ్మ,, కుమార్ నాయక్ తదితరులు పాల్గొని మాట్లాడారు.



# బాల బాలికల స్వీయ రక్షణపై అవగాహన

**వ్యక్తిగత భద్రత భవిష్యత్తుకు మేలు**

**టెక్కలి మార్చి 25 జయ జయహే**

బాల బాలికల స్వీయ రక్షణ వారి భవిష్యత్తుకు చాలా అవసరమని చిన్నతనం నుంచి చదువుతోపాటు వారిని వారు రక్షించుకొనే అంశాల కోసం తెలుసుకోవడం చాలా అవసరమని టెక్కలి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో కొనసాగుతున్న పోలీస్ శక్తి టీం అవగాహన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.  కోటబొమ్మాళి మండలం హట్కో కాలనీ బ్రాండ్ లా పాఠశాలలో స్వీయ రక్షణ ప్రతి దినం తమ  జీవితాల్లో మేలైన రక్షణ కల్పించడానికి పలు అంశాలను తెలియజేయడం జరుగుతుంది. బాలలు రహదారులలో ప్రమాదాలు తప్పించుకోవడానికి ముందు జాగ్రత్త చర్యలు గూర్చి అవగాహన చేశారు, జాతీయ రహదారి హెల్ప్ లైన్స్ నెంబరు 1033, పోలీస్ హెల్ప్ లైన్, 181,112, చిల్డ్రన్ హెల్ప్ లైన్ 1091, సైబర్ నేరాల సమాచారం 1930, బాల్య వివాహాలు , బాల కార్మికుల వెట్టి చాకిరి జరిగితే సమాచారం ఇచ్చేందుకు 1098, ఉచితంగా ఈ నెంబర్ ల ద్వారా ప్రభుత్వ పోలీస్, ఇతర  శాఖలకు సమాచారం అందజేసే సమాజాన్ని, స్వీరక్షణ పొందాలని విద్యార్థులకు మేలైన అవగాహన పరచడం జరిగింది , ఈ కార్యక్రమంలో శక్తి టీం ప్రతినిధులు ,టెక్కలి హెడ్ కానిస్టేబుల్ ఎం గిరిధర్, కోటబొమ్మాళి హెడ్ కానిస్టేబుల్ కే గణేష్, బ్రాడ్ లా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.






# అరకులో అక్రమ కట్టడాలు వెంటనే ఆపాలి

**గిరిజన నేతలు అక్రమ కట్టడాలకు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం**

**గిరిజన సంఘం నాయకులు డిమాండ్**

**డుంబ్రిగూడ: జయ జయహే**

అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలం  అరకు పంచాయతీ కేంద్రంలో దర్జాగా అక్రమ కట్టడాలు జరుగుతుంది. భినామి పేర్లమీద అనుమతులు మంజూరు చేస్తున్న పంచాయతీ, రెవెన్యూ అధికారులు. 1/70చట్టాలను తూట్లు పొడుస్తున్న గిరిజనేతరులు. అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేసి అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్న పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆదివాసీ గిరిజన సంఘం డుంబ్రిగూడ మండల కార్యదర్శి తామర్ల సూర్యనారాయణ, అధ్యక్షులు పాంగి సత్యనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు పంచాయతీ కేంద్రంలో ఇటీవల కాలంలో అక్రమ కట్టడాలు బాగా పెరిగిపోయిందనీ చెప్పారు. గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురిఅవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన చట్టాలు కాపాడవలసిన అధికారులు చట్టాన్ని తూట్లు పొడిచి అక్రమ కట్టాడాలను దగ్గర ఉండి ప్రోత్సహించడం విచారకరం అన్నారు. నేషనల్ హైవేను ఆనుకోని పంచాయితీ కార్యాలయ సమీపం నుండి నేరేడు వలస చివర వరకు ఉన్న గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ స్థలాలు రోజు రోజుకి కబ్జాకు గురవతుందనీ చెప్పారు. వెల్దర్ నంధీశ్వరావు కొంతమంది గిరిజనేతరులు దర్జాగా నిర్మాణ పనులు చేస్తున్న పంచాయతీ అధికారులు మౌనంగా ఉండటం వెనకాల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే అక్రమ కట్టడాలు ఆపాలని,పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చాలా మంది గిరిజనులకు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారనీ, ఇళ్ళు స్థలాలు లేని పేద గిరిజనులకు స్థలాలు కేటాయించాలనీ ఈ సందర్భంగా చెప్పారు. అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ కుఫిర్యాదు చేస్తామని చెప్పారు.



# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు, లోకేష్‌లతోనే సాధ్యం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు**

**విశాఖపట్నం (జయ జయహే)**

రాష్ట్రం అన్ని రంగాలలో  అభివృద్ధి చెందే విధంగా  సీఎం చంద్రబాబు, డిప్యూటీ. సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు  ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం భారీ పరిశ్రమలను ఐటి పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టడం  హర్షించదగ్గ విషయమని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సీఎం చంద్రబాబు, పవన్, లోకేష్ ల నాయకత్వం చాలా అవసరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి  క్రిమిడి రామ్ మల్లిక్ నాయుడు తెలిపారు.  రుషికొండ వద్ద ఉన్న పెబల్ బీచ్ లో  రామ్ మల్లిక్ నాయుడు పుట్టినరోజు వేడుకలను ఉత్తరాంధ్ర యువత విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న రామ్ మల్లిక్ నాయుడుకి అభినందనలు తెలియజేస్తూ దుశ్శాలువ తో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

# గంటా చొరవతో భీమిలి కోర్టు భవనాలకు రూ. 31.74 కోట్లు

**భీమిలి, మార్చి 25: (జయ జయహే)**

భీమిలిలో జి ౦ 3 తరహాలో నిర్మించనున్న నాలుగు కోర్టు భవనాలకు రూ. 26.89 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా ఆమోదం లభించింది. అలాగే జి ౦ 4 తరహాలో నిర్మించే నాలుగు రెసిడెన్షియల్ క్వార్టర్స్ కు మరో రూ. 4.85 కోట్లు మంజూరైంది. ప్రస్తుత భీమిలి కోర్టు భవనాలు శిధిలావస్థలో ఉండగా, మరికొన్ని ప్రైవేటు భవనంలో కొనసాగుతున్నాయి. కొత్త భవనాలు కావాలని గతంలో న్యాయవాదులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కోరడంతో ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి.. నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. కోర్టు భవనాలకు మొత్తం రూ.31.74 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ లేఖ ద్వారా సమాచారం అందించారు. ప్రభుత్వం నిధులు అందించడం పట్ల భీమిలి న్యాయవాదులు హర్షం ప్రకటిస్తూ.. ఎమ్మెల్యే గంటాకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఐతం విద్యార్థులకు జాతీయ స్థాయి అవార్డులు

**టెక్కలి  మార్చి 25 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభకు గౌరవ పురస్కారాలు లభించాయనీ బో పాల్ ఐ సి ఎస్ ఎస్ ఆర్ సారధ్యంలో పీపుల్స్ యూనివర్సిటీ నిర్వహించిన జాతీయస్థాయి ఎంబీఏ విద్యార్థుల పోటీల్లో ఐతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శిరీష, ప్రవీణ, ప్రగతి, ధరణి, తమ ప్రతిభను క నపరిచి ఉత్తమ అవార్డులు అందుకున్నారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రశంసించింది, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ డి శ్రీ రాములు, హెచ్ ఓ డి డాక్టర్ ఎన్ ఎల్ శ్రీకాంత్, ప్రొఫెసర్ కె వేణుగోపాల్, తోటి విద్యార్థులు అభినందించారు.



# మాకు న్యాయం కావాలి

**పిఆర్సీ ఫలాలు పెన్షనర్లందరకు ఇవ్వాలి**

**రాష్ట్ర విస్రాంత ఉద్యోగుల కమిటీ బృందం**

**శ్రీకాకుళం.( జయ జయహే )**

మాకు న్యాయం కావాలని, పెన్షనర్స్ కు ప్రాధాన్యత ఇవ్వటం లేదని, ఆలిన్డియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ బృందం తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గత సంవత్సరం మార్చినెల 25వ తేదీన ఆర్థికబిల్లులో కలిపి దొడ్డిదారిన పెన్షనర్ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వేలిడేషన్ యాక్ట్ 2025 పార్లమెంటులో చట్టంగా రూపొందించి, సదరు చట్టం ప్రకారం 1-1-26 ముందు పదవీ విరమణ పొందిన వారికి పిఆర్సిగాని, ఇతర ఆర్థిక సంబంధ అంశములేవి వర్తించకుండా చేస్తున్నారని, ఆ చట్టం రద్దుచేయాలని ఆలిన్డియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ బుధవారం తెలిపారు. వారి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిరసనగా, సదరు వేలిడేషన్ యాక్ట్ 2025 రద్దు చేయాలని, పెన్షనర్ల హక్కులు కాపాడుకోవాలని, నేడు శ్రీకాకుళం ఏపి ఎన్జీఓ హోం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు నిరసనగా వెళ్లి, ప్రధాన మంత్రి మోడీకి వినతి పత్రం పంపవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లాసంఘ గౌరవాధ్యక్షులు, విస్రాంత విద్యాశాఖాధికారి బలివాడ.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో, రాష్ట్ర సంఘం జెండా ఆవిష్కరణ గావించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. వేలిడేషన్ యాక్ట్ 2025 రద్దుచేయ్యాలని, మా పెన్షన్ హక్కులు కాపాడాలని , పిఆర్ సి ఫలాలు పెన్షనర్లందరకు ఇవ్వాలని, నకార తీర్పు అమలు చెయ్యాలనే, నినాదాలతో నిశ్శబ్ద వాతావరణంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఉరేగింపుగా వెళ్లి జిల్లా కలెక్టర్ వారని కలిసి ప్రధానమంత్రికి సమర్పించమనే వినతిపత్రం అంద జేయటం జరిగిందన్నారు. ఇందులో  జభాగముగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పక ఆ వినతిపత్రం భారత ప్రభుత్వ ప్రధాన మంత్రికి పంపుతామని హామీనిచ్చారు.

# వ్యవసాయంలో గ్లోబల్ కనెక్ట్.. సింగపూర్‌తో ఏపీ చర్చలు

**సింగపూర్ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు వీడియో కాన్ఫరెన్స్**


**- డేటా ఆధారిత పాలసీల దిశగా అడుగులు**

**- ఎగుమతుల పెంపు, పెట్టుబడుల ఆకర్షణపై మంత్రి వివరణ**

**- తీర ప్రాంత అభివృద్ధి, మత్స్య రంగంపై ప్రత్యేక దృష్టి**

**- ఫుడ్ సెక్యూరిటీ నుంచి లాజిస్టిక్స్ వరకూ.. సమగ్ర చర్చలు జరిపిన మంత్రి అచ్చెన్న**

**అమరావతి/ విజయవాడ, మార్చి 25, జయ జయహే**



వ్యవసాయ రంగంలో గ్లోబల్ కనెక్టవిటీకి రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సింగపూర్ దేశ ప్రతినిధులతో విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి కీలక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో గ్లోబల్ కనెక్టివిటీ, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలు, ఆధునిక సాంకేతికత వినియోగంపై విస్తృతంగా చర్చించారు. సింగపూర్ దేశం తన అవసరాల కోసం సుమారు 80 శాతం ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, ఆ దేశం అనుసరిస్తున్న ఆహార భద్రతా విధానాలు, నిల్వ పద్ధతులు, సరఫరా అనుబంధాల నిర్వహణపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆహార ఉత్పత్తుల సంరక్షణ చర్యలు, సమయానికి సరఫరా, సమర్థవంతమైన రవాణా నిర్వహణపై సింగపూర్ ప్రతినిధులు అమలు చేస్తున్న విధానాలను వారు వివరించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఉన్న అవకాశాలు, ఎగుమతుల పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, పెట్టుబడుల ఆహ్వానం వంటి అంశాలపై మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. రైతులకు లాభసాటి ధరలు అందించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. పబ్లిక్ పాలసీల రూపకల్పనలో సాధారణ ప్రజల అభిప్రాయాలను ఎలా సేకరిస్తారు, వాటిని ఎలా అమలు చేస్తారు అనే అంశంపై ఇరు పక్షాల మధ్య చర్చ జరిగింది. సింగపూర్ ప్రతినిధులు డేటా అనలిసిస్, యుటిలైజేషన్ ద్వారా పాలసీలను ఎలా రూపొందిస్తారో వివరించారు. ఈ విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేసే అవకాశాలపై మంత్రి ఆసక్తి వ్యక్తం చేశారు. సముద్ర తీర ప్రాంత అభివృద్ధి, తీర ప్రాంత వ్యవసాయం, మత్స్య రంగానికి సంబంధించిన అవకాశాలు, తీర ప్రాంత మౌలిక సదుపాయాల పెంపు వంటి అంశాలపై కూడా చర్చించారు. సింగపూర్ లో అమలు చేస్తున్న ఆధునిక తీర అభివృద్ధి నమూనాలను రాష్ట్రంలో అనుసరించే అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ పై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఆహార ఉత్పత్తుల నిల్వ, నాణ్యత పరిరక్షణ, నష్టాలను తగ్గించే విధానాలు, ఆధునిక కోల్డ్ చైన్ వ్యవస్థలపై ఇరు పక్షాలు ప్రశ్నలు అడిగి సమాధానాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆఫిషియో, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహో

# బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి జయ జయహే**



బీసీ హాస్టళ్లపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మరో రెండు నెలల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుందని, ఈలోగా హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాలు, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో రెండు నెలల తరవాత నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు చేరే నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. హాస్టళ్లలోకి దోమలు రాకుండా దోమల నెట్ లు కిటికీలు, ద్వారాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. పరిశుద్ధమైన తాగునీరు అందించడంలో భాగంగా గడువులోగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. బీసీ హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పాటు చేయబోయే 10 ఎంజేపీ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరానికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలనన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో బీసీ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఏ ఒక్క బీసీ బిడ్డ బడి బయట ఉండకూడదన్నారు. ఆదరణ 3.0 పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, బీసీ కార్పొరేషన్ జీఎం భీమశంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓని కలిసిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీ



**కొయ్యూరు : (జయ జయహే) న్యూస్ మార్చి 26**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో నూతన ఎంఈఓ నియమితులైన పాటి సింహాచలం ను మర్యాదపూర్వకంగా కలిసిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, అనంతరం మండలంలో వివిధ గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలల సమస్యలు పరిష్కారం చేస్తూ, నూతనంగా పాఠశాల భవనాలు ఎక్కడైతే అవసరం ఉన్నాయో వాటి సమస్యలు ఉన్నతమైన అధికారులకు తెలియజేస్తూ కొయ్యూరు మండలంలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించే విధంగా చూడాలని నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎంఈఓ పాటి.సింహాచలం ను బాలల హక్కుల పరిరక్షణ కమిటీ కోరడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్. రీమల గంగాధర్, కో కన్వీనర్స్ మద్ది గోవర్ధనగిరి, పాటి చంద్రశేఖర్, దేపూరి రాజు బాబు, కొర్ర తిరుపతిరావు, మండల కన్వీనర్ వార నూకరాజు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా జరుగుతున్న నూకాంబిక జాతర మహోత్సవ కళ సంబరాలు

**అనకాపల్లి జయ జయహే**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవ కళా సంబరాలు అత్యంత వైభవంగా అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతూ ఉన్నాయి అందులో భాగంగా మల్కాపురం వారిచే అన్నమయ్య సంకీర్తనలు, సంస్థాన్ కోలాటం, భరతనాట్యం, కూచిపూడి, గాజువాక వారిచే మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలు సంబరాలు ప్రజలు, అభిమానులు చూసి తరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పీ వీఎస్ ఎన్ మూర్తి, ఎస్ సూర్యనారాయణ, దాడి వాసు, సకల గోవిందా, విల్లూరి హరికృష్ణ, తిమ్మాపాత్రుని చక్రవర్తి,దొడ్డి సూరిబాబు, కోన దుర్గ, ఎస్ పద్మావతి, ఏ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు



## కోపరేటివ్ స్టోర్స్ గ్యాస్ ఏజెన్సీ కేవైసీ ప్రారంభించిన బలిరెడ్డి

**ఉక్కునగరం జయ జయహే**



సెట్ అండ్ నైన్ లో గ్యాస్ కి సంబంధించిన ఈ కెవైసి ని బలిరెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ కి వినియోగదారులు ఇబ్బంది పడకుండా ఈ కేవైసీ పెట్టడం జరిగినది కావున గ్యాస్ కావాల్సిన ఉక్కు అధికారులు కార్మికులు ఉక్కు కోపరేటివ్ స్టోర్స్ పాలకవర్గం చెప్పిన సూచనను పాటించవలసిందిగా కోరారు. ఉక్కు కోపరేటివ్ స్టోర్స్ ఉపాధ్యక్షులు గంట్ల నాగభూషణం మాట్లాడుతూ సభ్యులు గ్యాస్ కి ఎటువంటి ఇబ్బంది పడకుండా ఐఓసీఎల్ నిబంధన ప్రకారం ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి లేకపోతే గ్యాస్ బుకింగ్ రిజెక్ట్ చేస్తుంది. సెక్టర్ 9 , సెక్టర్ 2 కార్యాలయంలో ఉదయం 8 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు కేవైసీ చేయబడును సెక్టర్ 9 ఆదివారం సెక్టర్ 2 శనివారం సెలవు దినాలు కావున సభ్యులు చేసుకోవాలని కోరారు. కార్మిక నాయకులు ఎం నాగేశ్వరరావు స్టోర్స్ సూపర్వైజర్ రాజు పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక





### ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

### పాల్గొన్న ఏపీ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్

**అమరావతి, మార్చి 25, జయ జయహే :**

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదికలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి నుంచి అర్జీలను స్వీకరించి పరిష్కారానికి అభయమిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కళాప్రపు బుచ్చి రాంప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఇలాంటి వేదికలు ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.




## న్యాయ విభాగంలో చిట్టిబాబుకు డాక్టరేట్

**విశాఖపట్నం, మార్చి 25: (జయ జయహే) ద**

నగరానికి చెందిన యు. చిట్టిబాబు న్యాయ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా ఉప కులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను బుధవారం తీసుకున్నారు. రైట్ టు వర్క్ – వర్కర్స్ రైట్స్ విత్ రిఫరెన్స్ టు లేబర్ కోడ్ – 2020 అంశంపై దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య డి. సూర్య ప్రకాశరావు పర్యవేక్షణలో సోషియో లీగల్ స్టడీ చేసినందుకు గాను పి.హెచ్.డి.ని అవార్డు చేశారు.

## రోడ్డు తక్షణమే పూర్తి చెయ్యాలి

### ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రమేష్ రామన్న డిమాండ్

**అరకులోయ: జయ జయహే.**



అల్లూరి జిల్లా అరకు వేలి మండలం మాదల గ్రామపంచాయతీ పరిధిలో మజ్జివలస,తోటవలస, దాబుగుడ,వయా కమలతోట, ఒరిస్సా నేషనల్ 6,లైన్ హైవే లింకు రోడ్డు తక్షణమే ప్రారంభించాలని పంచాయతీ స్థానిక ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రమేష్ మీడియా సమావేశానికి మాట్లాడుతూ, అనేక పోరాటం ద్వారా సాధించిన రోడ్డుమంజూరు అయ్యి నేటికి దాదాపు 12 సంవత్సరకాలం పూర్తి అవుతున్న 7.కిలో మీటర్లు రోడ్డు పూర్తి చేయాలేని కాంట్రాక్టు పై ఉన్నతధికారులు చర్య తీసుకుని (ఆంధ్ర – ఒరిస్సా) రోడ్డు తక్షణమే పూర్తిచేసి ప్రయాణికులకు రాకపోకలకు రోడ్డు అందించాలని కోరారు. అందుబాటు లేని యెడల భవిష్యత్తులో ఉద్యమం తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి రామన్న భాస్కరావు పాల్గొన్నారు



## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చీడిపాలెం సర్పంచ్.

**కొయ్యూరు (జయ జయహే )న్యూస్ మార్చి 26**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ సింగవరం లో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన పాము రాజు కుటుంబానికి పంచాయతీ సర్పంచ్ నత్తూరి శోభన్ ఆర్థిక సాయం చేశారు మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి ఆసరాగా నిలవాలని నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని మానవత్వం చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు కుటుంబానికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి పునరవాసం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబం సర్పంచ్ శోభన్ నాగార్జున పాల్గొన్నారు

## కళ్యాణ రాట మహోత్సవం పాల్గొన్న దాడి రత్నాకర్

**అనకాపల్లి జయ జయహే**



స్థానిక గవరపాలెంలో నెలకొని ఉన్న చిన్న రామస్వామి దేవాలయం బుధవారం శ్రీరామ నవమి కళ్యాణం పురస్కరించుకుని కళ్యాణ రాట మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్, అక్కడ స్థానిక మహిళా మండలి ఈ రాట మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. శుక్రవారం జరుగు శ్రీరామ నవమి కళ్యాణ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు అన్ని చేయడం జరిగిందని దేవాలయ ప్రాంగణం, గోపురం రంగురంగుల పెయింటింగ్ లతో, విద్యుత్తు లైట్లతో ముస్తాబు చేయడం జరిగింది అని దేవాలయ పాలకవర్గ సభ్యులు తెలియజేయడం జరిగింది



## కివీ పండుతో

# ఆరు ఆరోగ్య ప్రయోజనాలు

పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో మన శరీరానికి కావాల్సిన విటమిన్‌లు, ఖనిజాలు, ఫైబర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండ్లలో కివీ పండు కూడా ఒకటి. ఈ పండును తరచూ మన డైట్‌లో భాగం చేసుకోవడం ద్వారా చర్మ సంరక్షణ నుంచి వ్యాధినిరోధకత వరకు ఆరు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మరి ఆ ప్రయోనాలేమిటో చూద్దాం..
తరచూ కివీ పండును తింటే..
ఈ ఆరు ఆరోగ్య ప్రయోజనాలు మీ వెంటే..!

### 1. నాజూకైన చర్మం

కివీ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా, నాజూకుగా ఉంచుతుంది. వంద గ్రాముల కివీ పండు తింటే ఒక రోజులో దేహానికి అవసరమైన సి విటమిన్‌లో అధిక శాతం లభిస్తుంది. అంతేగాక కివీ పండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఉండి చర్మం పాలిపోకుండా, ముడుతలు పడకుండా కాపాడుతుంది. పచ్చి కివీ ముక్కలు తినడం ద్వారా గానీ, లేదంటే నేరుగా చర్మానికి రాసుకోవడం ద్వారా గానీ ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు.

### 2. అదుపులోకి బ్లడ్ ప్రెషర్

ప్రస్తుతం ఈ భూమ్మీద లక్షలాది మంది ప్రజలు అధిక రక్తపోటు సమస్యతో బాధపడుతున్నారు. వారికి కివీ ఫ్రూట్ ఒక వరం లాంటిది. ఎందుకంటే కివీ పండులో పొటాషియం కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచడానికి తోడ్పడుతుంది. అంతేగాక రక్తపోటు కారణంగా వచ్చే పక్షవాతం, టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### 3. జీర్ణశక్తి పెరుగుదల

కివీ పండు జీర్ణశక్తికి కూడా బాగా పనిచేస్తుంది. ప్రతి 100 గ్రాముల కివీ పండులో 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అంతేగాక ప్రతిరోజూ మానవ శరీరానికి అవసరమైన ఫైబర్‌లో 12 శాతం అందుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఫైబర్‌లు సునాయాసమైన, ఆరోగ్యకరమైన జీర్ణశక్తికి దోహదం చేస్తాయి. కివీ పండులో ఎంజైమ్‌లను కరిగించే ప్రొటీన్ ఉంటుంది. దాంతో ఎంజైమ్‌లు అత్యంత వేగంగా అమైనో ఆసిడ్స్‌గా మారుతాయి.

### 4. ఆరోగ్యకరమైన నిద్ర

కివీ పండులో సెరటోనిన్ వంటి నిద్రకు ఉపకరించే పదార్థాలు ఉన్నాయి. అందువల్ల తరచూ కివీ పండు తినేవారికి హాయిగా నిద్ర పడుతుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి ఈ పండు మంచి మేలు చేస్తుంది. కివీ పండులోని పదార్థాలు సహజసిద్ధమైన నిద్రకు తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### 5. రోగనిరోధక శక్తి పెంపు

ముందే చెప్పుకున్నట్టుగా సి విటమిన్‌కు కివీ పండు ఒక మంచి వనరుగా ఉంటుంది. ఈ విటమిన్ రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కూడా బాగా పనిచేస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ క్రమబద్ధీకరణకు తోడ్పడుతాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల శరీరానికి నష్టం జరగకుండా కివీ పండ్లు కాపాడుతాయి.

### 6. పటిష్టమైన ఎముకలు

ఎముక పుష్టి ప్రస్తావన వచ్చినప్పుడు మనకు కివీ పండు అనేది అసలు స్ఫురణకే రాదు. కానీ వాస్తవానికి కివీ పండులో ఎముకలను బలోపేతం చేసే ఫోలేట్ ఉంటుంది. ఈ ఫోలేట్ ఎముక నిర్మాణానికి తోడ్పుడుతుంది. ఎముకల గట్టి తనానికి కివీలోని విటమిన్ కే కూడా బాగా ఉపకరిస్తుంది. అందుకే గర్భిణిల డైట్‌లో కివీ పండును చేర్చడం చాలా ముఖ్యం.

# రాగులతో బరువు తగ్గించుకోండిలా?

**రాగులని ఫింగర్ మిల్లెట్స్ అని కూడా ఉన్నారు. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్స్ని తీసుకుంటే రక్తంలో చక్కెరస్థాయిలు తగ్గించడం నుంచి బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం వరకూ చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. రాగులని మొలకెత్తించి తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ముఖ్యంగా, ఎముకలు, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌లో కూడా హెల్ప్ చేస్తాయి. మొలకెత్తిన రాగులని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఎవరైనా మిల్లెట్స్‌ని ఆహారంగా తీసుకుంటే వారికి పోషకాలు లభిస్తాయి.**



### మిల్లెట్స్‌లోని పోషకాలు..

మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో రాగులు తినడం మంచిది. వీటిలోని శీతలీకరణ గుణం వేసవి తాపాన్ని చల్లబరుస్తుంది. అలాగే ఇది షుగర్ ఉన్నవారికి బెస్ట్ ఫుడ్. దీని వల్ల రక్తంలో చక్కెరని కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది.

### రాగి జావ స్పెషల్

### బ్లడ్ షుగర్ లెవల్స్..

షుగర్ ఉన్నవారికి రాగుల మొలకలు ఓ వరమనం చెప్పొచ్చు. ఇందులో పాలిఫెనాల్స్, డైటరీ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. కాబట్టి, ఇది షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేయడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. రాగుల్లోని పీచు రక్తంలో చక్కెర శోషణని నెమ్మదిస్తుంది. దీంతో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. కాబట్టి, కచ్చితంగా షుగర్ ఉన్నవారు రాగి మొలకల్ని తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది.

### బరువు తగ్గడం..

మొలకెత్తిన రాగుల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది వెయిట్‌లాస్‌కి మేలు చేస్తుంది. ఈ మొలకలు తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో కేలరీలని తగ్గిస్తాం. అతిగా తినరు. దీంతో బరువు తగ్గుతారు. పోషకాలు కూడా శరీరానికి అందుతాయి.

### రక్తహీనత దూరం..

మొలకెత్తిన రాగుల్ని తీసుకుంటే రక్తహీనత సమస్య దూరమవుతుంది. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సాయపడుతుంది. మిల్లెట్స్‌ని ఆహారంలో చేర్చుకోవచ్చు. రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పాటు ఐరెన్ లెవల్స్ పెరిగి రక్తహీనత దూరమవుతుంది. ఇది మీ బాడీని హెల్దీగా, శక్తివంతంగా చేస్తుంది.

### కొలెస్ట్రాల్ తగ్గడం..

హై కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో స్ప్రౌటెడ్ మిల్లెట్స్ చాలా బాగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రాగుల మొలకల్ని తీసుకుంటే కొలెస్ట్రాల్ కంట్రోల్ అవుతుంది. ఎందుకంటే, ఇందులో అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్ ఫ్యాట్‌ని తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అమైనో యాసిడ్స్ కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



**మిల్లెట్స్ స్మూతీ..**
**పోషకాలు, రిఫ్రెష్ స్మూతీ కోసం మొలకెత్తిన రాగులని ఇష్టమైన పండ్లు, పెరుగు, కొద్దిగా తేనెతో కలిపి స్మూతీలా చేసుకుని తాగండి.**
**సలాడ్ : మొలకెత్తిన మిల్లెట్స్‌ని తాజా కూరగాయలు, ఆకుకూరలతో కలపి హెల్దీ సలాడ్‌లా తయారుచేసుకోవచ్చు.**
**ఇడ్లీ దోశ : వీటితో చక్కగా ఇడ్లీ, దోశల్లా తయారు చేసుకుని తినొచ్చు. దీని వల్ల మిల్లెట్స్‌లోని హెల్దీ బెనిఫిట్స్ అందుతాయి.**

### జీర్ణక్రియకి మేలు..

ఎండాకాలంలో జీర్ణవ్యవస్థ మందగించి గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. వేయించిన ఆహార పదార్థాలు, హెవీ ఫుడ్ తీసుకున్న తర్వాత గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి సమస్యలొస్తాయి. దీనికోసం మీరు బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన మిల్లెట్స్ తీసుకుంటే జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. దీని వల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాగి మొలకల్లో ఎక్కువ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని ప్రోత్సహించి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది.

### ఎలా వాడొచ్చు..

మీ డైట్‌లో మొలకెత్తిన రాగులని వాడడం చాలా ఈజీ. దీనిని సలాడ్స్, స్మూతీల్లా చేసుకోవచ్చు. బ్రేక్‌పాస్ట్‌లో యాడ్ చేయొచ్చు.

### గంజి..

ఈ మొలకల్ని మీరు నీరు, పాలతో ఉడికించి పంచదార, చిటికెడు ఉప్పు కలిపి తీసుకోవచ్చు. మీకు ఇష్టమైతే పండ్లు, డ్రై ఫ్రూట్స్ యాడ్ చేయొచ్చు.

## ఈ ఆయుర్వేదిక చిట్కాతో 30 రోజుల్లోనే

# శరీరంలోని కొలెస్ట్రాల్ మాయం



శరీరంలో కొలెస్ట్రాల్ ఏర్పడకుండా ఉండేందుకు ఎన్నో మార్గాలున్నాయి. ఆయుర్వేద వైద్యం అనేది ఒక పురాతన వైద్య విధానం. వేదాల్లో ఎన్నో సమస్యలకు పరిష్కారాలు కూడా ఉన్నాయి. కాకపోతే త్వరిత గతిన ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను పొందాలన్న ఆశతో ఎక్కువ మంది అల్లోపతి వైద్యాన్ని ఆశ్రయిస్తుంటారు. అల్లోపతితో పోలిస్తే ఆయుర్వేదానికి సంబంధించిన ఏ మందులు తీసుకున్నా సరే సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా వస్తాయి. ఆయుర్వేదంలో కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుపోకుండా ఒక సింపుల్ చిట్కా ఉంది. భోజనానికి ముందు ప్రతిరోజు ఒక స్పూన్ అల్లం పొడిలో చిటికెడు రాతి ఉప్పును వేసి కలుపుకుని తింటే ఎంతో మంచిది. లేదా దానిని నీటిలో కలుపుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది. భోజనానికి ముందు ఇది తీసుకుంటే శరీరంలో కొలెస్ట్రాల్ ఏర్పడకుండా అడ్డుకుంటుంది. కడుపు ఉబ్బరాన్ని కూడా తగ్గించడంతో పాటు మెరుగైన జీర్ణక్రియను అందిస్తుంది. రాతి ఉప్పు అంటే శుద్ధి చేయని ఉప్పులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి. అంతే కాకుండా మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. అల్లంలో కూడా ఎన్నో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలను కూడా తగ్గిస్తాయి. అల్లంలో జింజరాల్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం రక్తంలోని మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది రాతి ఉప్పులోని ముఖ్యమైన ఖనిజాలతో కలిస్తే కొలెస్ట్రాల్‌ను సమర్థవంతంగా అడ్డుకుంటుంది. కాబట్టి రాతి ఉప్పు, అల్లం పొడిని వేసి ప్రతి రోజు భోజనానికి ముందు తినడం అలవాటు చేసుకోండి. ఇలా తినడం కాస్త కష్టంగానే ఉంటుంది. అలాంటప్పుడు కాస్త గోరు వెచ్చని నీటిలో ఈ మిశ్రమాన్ని కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుంది. అల్లం, రాతి ఉప్పు కలిపి తీసుకోవడం వల్ల పేగుల్లో గ్యాస్ట్రిక్ ఏర్పడడం తగ్గుతుంది. జీర్ణక్రియ లక్షణాలు కూడా బాగా మెరుగుపడతాయి. జీర్ణ రసాలు కూడా ఉత్పత్తి అవుతాయి. పొట్టలోని ఆమ్లాలు అన్నీ సమతుల్యం అవుతాయి. ఇది పోషకాలను బాగా గ్రహిస్తుంది. ప్రతి భోజనానికి 15 నిమిషాల ముందు గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ అల్లం పొడి, చిటికెడు రాతిపొడి వేసి బాగా కలుపుకుని ఆ నీటిని తాగేయాలి. ఇలా తాగిన 20 నిమిషాల తర్వాత భోజనాన్ని తినాలి. ఇలా చేస్తే 30 రోజుల్లోనే మీకు మంచి ఫలితాలు కనిపిస్తుంది. అంతే కాకుండా మీ శరీరంలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది.

# ఆయిల్ సంక్షోభంలో భారత్!

**మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు.**



నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.



## కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి

### పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

### సైనికంగా అంతమొందించాం.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం



ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్దానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.



## ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మోహరింపు

### ట్రంప్ మరో కీలక నిర్ణయం

### అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు

ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి. ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷–గ్గ÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది. ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు. ఏవియేషన్ బ్రిగేడ్‌లో అటాక్, ట్రాన్స్‌పోర్ట్, కార్గో హెలికాప్టర్లు ఉంటాయి. ఓ ఆర్టిల్లరీ యూనిట్, లాజిస్టిక్స్ బ్రిగేడ్ కూడా ఉంటాయి. 82వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌ను మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పాటు చేశారు. కానీ యుద్ధం ముగిసిన తర్వాత డిమొబిలైజ్ చేశారు. అయితే మళ్లీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఈ సైనిక బృందాన్ని తీసుకొచ్చారు. 1942లో అమెరికన్ ఆర్మీకి చెందిన ఫస్ట్ ఎయిర్‌బార్న్ డివిజన్‌గా రూపాంతరం చెందింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 82వ ఎయిర్‌బార్న్ దళం పలు యుద్ధాల్లో పాల్గొన్నది. వియత్నం, గ్రెనడా, పనామా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాలో ఐసిస్ ఆపరేషన్స్‌లో ఈ దళం విధులు నిర్వర్తించింది.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు

### ఇరాన్‌కు 15 డిమాండ్ ముందు పెట్టిన ట్రంప్

### 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం

పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం. ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్ ÷ర్ ఎ÷–లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం.ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం.ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం.మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం.ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం.భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com